సంపుటి :02 సంచిక :105 పేజీలు :05

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

బుధవారం 11, జూన్ 2025

ఉష్ణోగ్రతలు

కనిష్టం : 26

గరిష్టం : 33

## మంత్రులకు శాఖలివే..!


అక్షరదర్బార్, హైదరాబాద్: రాష్ట్ర మంత్రివర్గంలో కొత్తగా స్థానం పొందిన ముగ్గురు మంత్రులకు బుధవారం రాత్రి శాఖల కేటాయింపు జరిగింది. ఈనెల 8న రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ జరిగిన విషయం తెలిసిందే. అదేరోజు కొత్తగా వాకిటి శ్రీహరి, ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్, గడ్డం వివేక్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే ఈ ముగ్గురికి శాఖల కేటాయింపుపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి కసరత్తు చేశారు. చివరకు కొత్త మంత్రులైన వాకిటి శ్రీహరికి సంవర్ధక, కమర్షియల్ టాక్స్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ, గడ్డం వివేక్ కు కార్మిక, న్యాయ, క్రీడా శాఖల కేటాయింపు జరిగినట్లు తెలిసింది.

- శ్రీహరికి పశుసంవర్ధక
- లక్ష్మణ్ కు సంక్షేమం
- వివేక్ కు కార్మిక, న్యాయశాఖ!











### సాంకేతిక కారణాలతోనే

# బరాజ్ లొకేషన్ల మార్పు

### తమ్మిడిహట్టి వద్ద నిర్మాణానికి మహారాష్ట్ర అభ్యంతరం

- టెక్నికల్ టీం సూచన మేరకే స్థలాల మార్పు
- క్యాబినెట్ నిర్ణయాల మేరకే పనులు
- పీసీ ఘోష్ కమిషన్ విచారణలో మాజీ సీఎం కేసీఆర్

‘ సీడబ్ల్యూసీ తుమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేదు అని చెప్పింది. వ్యాప్కోస్ సర్వే చేసి కూడా అదే నివేదిక ఇచ్చింది. మూడు సాంకేతిక బృందాలు కచ్చితంగా మూడు బరాజ్‌లు నిర్మించాలని చెప్పాయి. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం అంగీకరించలేదు. టెక్నికల్ టీం ఇచ్చిన నివేదిక మేరకు స్థలాల మార్పు జరిగింది. ఆ నిర్ణయాలన్నీ క్యాబినెట్ ఆమోదంతోనే ఆ నిర్ణయాలన్నీ జరిగాయి’ అని మాజీ సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. ‘ప్రాజెక్ట్ లొకేషన్ మార్పు నిర్ణయం ఎవరిది?’ అని పీసీ ఘోష్ కమిషన్ సంధించిన ప్రశ్నకు జవాబిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగుబాటు విషయంలో బుధవారం హైదరాబాద్‌లోని బూర్గుల రామకృష్ణారావు (బీఆర్కే)భవన్‌లో విచారణకు హాజరయ్యారు. కేసీఆర్ మొదట దైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని ప్రమాణం చేశారు. ‘బరాజ్‌ల్లో నీటి నిల్వపై మీరు ఏమైనా ఆదేశాలు ఇచ్చారా?’ అని కమిషన్ ప్రశ్నించగా.. ‘నేను అలాంటి ఆదేశాలు ఇవ్వలేదు’ అని కేసీఆర్ సమాధానమిచ్చారు.

- అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి

02

## ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించటమే లక్ష్యం

- తల తాకట్టు పెట్టయినా అప్పులు తీర్చుకుంటూనే సంక్షేమ ఫలాల అమలు
- జిల్లాకు మరో వెయ్యి ఇండ్ల మంజూరు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- ప్రతి పేద కుటుంబానికి గూడుతో పాటు పౌష్టిక హారం అందిస్తాం
- రాష్ట్ర పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క



03

ఇందిరమ్మ రాజ్యమంటే రాష్ట్రంలోని ప్రతి పేదవారికి ఇల్లు నిర్మించడమే లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గత పాలకులు చేసిన అప్పులను తీర్చుకుంటూనే తల తాకట్టు పెట్టయినా అప్పులను తీర్చుతూ సంక్షేమ ఫలాలను అమలు చేస్తామన్నారు. ములుగు మండలం ఇంచర్ల గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో బుధవారం ఆయన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ డాక్టర్ శబరీష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి 23 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. - అక్షర దర్బార్, ములుగు

## అధైర్య పడకండి.. అండగా ఉంటా



- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ
- బాధిత కుటుంబాలకు ఎంపీ పరామర్శ

05



04

### ప్రజా సంక్షేమమే

## ప్రజా ప్రభుత్వ ధ్యేయం

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి

# కేసీఆర్ నివాసంలో జారిపడిన 'పల్లా'



అక్షరదర్బార్, హైదరాబాద్: ఎర్రవల్లిలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాసంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి బుధవారం జారిపడ్డారు. దీంతో ఆయన తుంటి ఎముకకు గాయమైనట్లు సమాచారం. చికిత్స నిమిత్తం ఆయన్ను హైదరాబాద్లోని యశోద ఆసుపత్రికి తరలించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ అనంతరం మాజీ సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించారు. బీఆర్కే భవన్ నుంచి నేరుగా యశోద ఆసుపత్రికి వెళ్లిన ఆయన పల్లాను పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.

# అందరికీ అందుబాటులో అంగన్ వాడీ విద్య



అక్షర దర్బార్ చిట్యాల : ఆటపాటలతో కూడిన అంగన్వాడీ విద్యను అందరికీ అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు ఐసీడీఎస్ సూపర్వైజర్ జయప్రద అన్నారు. బుధవారం చిట్యాల మండల కేంద్రంలోని నాల్గవ అంగన్ వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్స్ భాగ్యలక్ష్మి జ్యోతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పేరెంట్స్ డే సమావేశానికి జయప్రద హాజరై మాట్లాడారు. ఈనెల 10 నుంచి 17 అంగన్వాడీ బాట అమ్మ మాట ప్రోగ్రాం నిర్వహించనున్నట్లు తెలిపారు. బుధవారం అంగన్వాడీ కేంద్రాల్లో ఎగ్ బిర్యానీ తయారుచేసి తల్లులకు పిల్లలకు పెట్టించినట్లు తెలిపారు. కొత్తగా జాయిన్ అయిన తల్లులకు పువ్వులు స్వీట్స్ ఇచ్చి స్వాగతం తెలిపారు. కార్యక్రమంలో ఆయాలు పద్మ, శైలజ పాల్గొన్నారు.







# సాంకేతిక కారణాలతోనే బరాజ్ లొకేషన్ల మార్పు

- తమ్మిడిహట్టి వద్ద నిర్మాణానికి మహారాష్ట్ర అభ్యంతరం
- టెక్నికల్ టీం సూచన మేరకే స్థలాల మార్పు
- క్యాబినెట్ నిర్ణయాల మేరకే పనులు
- పీసీ ఘోష్ కమిషన్ విచారణలో మాజీ సీఎం కేసీఆర్

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: ' సీడబ్ల్యూసీ తుమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదు అని చెప్పింది. వ్యాప్కోస్ సర్వే చేసి కూడా అదే నివేదిక ఇచ్చింది. మూడు సాంకేతిక బృందాలు కచ్చితంగా మూడు బరాజ్‌లు నిర్మించాలని చెప్పాయి. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం అంగీకరించలేదు. టెక్నికల్ టీం ఇచ్చిన నివేదిక మేరకు స్థలాల మార్పు జరిగింది. ఆ నిర్ణయాలన్నీ క్యాబినెట్ ఆమోదంతోనే ఆ నిర్ణయాలన్నీ జరిగాయి' అని మాజీ సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. 'ప్రాజెక్ట్ లొకేషన్ మార్పు నిర్ణయం ఎవరిది?' అని పీసీ ఘోష్ కమిషన్ సంధించిన ప్రశ్నకు జవాబిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగుబాటు విషయంలో బుధవారం హైదరాబాద్‌లోని బూర్గుల రామకృష్ణారావు (బీఆర్కే)భవన్‌లో విచారణకు హాజరయ్యారు. కేసీఆర్ మొదట దైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని ప్రమాణం చేశారు. 'బరాజ్‌ల్లో నీటి నిల్వపై మీరు ఏమైనా ఆదేశాలు ఇచ్చారా?' అని కమిషన్ ప్రశ్నించగా.. 'నేను అలాంటి ఆదేశాలు ఇవ్వలేదు' అని కేసీఆర్ సమాధానమిచ్చారు.

**- మొత్తం 18 ప్రశ్నలకు సమాధానం..**

కమిషన్ కేసీఆర్‌ను మొత్తం 18 ప్రశ్నలు సంధించింది. రీ ఇంజినీరింగ్, కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు, క్యాబినెట్ ఆమోదంపై ప్రధానంగా ప్రశ్నలు వేసింది. రీ ఇంజినీరింగ్‌కు సంబంధించి కేసీఆర్ సుదీర్ఘమైన వివరణ ఇచ్చారు. ప్రాజెక్ట్ పరిధిలో తీసుకున్న ప్రతి నిర్ణయం క్యాబినెట్ ఆమోదంతో జరిగిందని కమిషన్‌కు వివరించారు. బరాజ్ స్థలాల మార్పు నీటి లభ్యత, కాళేశ్వరం నిర్మాణంపై వ్యాప్కోస్ నివేదిక ఇచ్చిందని, ఈ ప్రకారమే పనులు చేపట్టామన్నారు. నిధుల సమీకరణ కోసమే కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని, బరాజ్‌ల్లో నీటి నిల్వ ఇంజినీర్లకు సంబంధించిన విషయమని, ఆ నిర్ణయానికి తనకు సంబంధం లేదని కేసీఆర్ వెల్లడించారు. అలా దాదాపు 50 నిమిషాల పాటు విచారణ సాగింది. అనంతరం కేసీఆర్ ప్రాజెక్టులకు సంబంధించిన కీలకమైన డాక్యుమెంట్లను కమిషన్‌కు అందించారు. ముగిసిన తర్వాత కేసీఆర్ బయటకు వచ్చి పార్టీ నాయకులు, కార్యకర్తలకు అభివాదం చేసి, మీడియాతో మాట్లాడకుండానే అక్కడి నుంచి వెళ్లిపోయారు. కేసీఆర్ విచారణకు హాజరవుతున్నందున పోలీసులు బీఆర్కే భవన్ వద్ద భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

# నిబద్ధతకు ఇది గుర్తింపు

**- డిప్యూటీ సీఎం, వేంను కలిసిన ఝాన్సీరాజేందర్ రెడ్డి**



అక్షరదర్బార్, పాలకుర్తి: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ టిపిసిసి ఉపాధ్యక్షురాలుగా తనకు అవకాశం లభించిన నేపథ్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డిని హైదరాబాద్ లో ప్రత్యేకంగా కలిసి ఆప్యాయంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆమె వెంట పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తోడుగా ఉండి అభినందనలు తెలియజేశారు. పార్టీ పట్ల నా నిబద్ధతకు ఇది గుర్తింపు, ఈ బాధ్యతను నిస్వార్థంగా నెరవేర్చుతానని ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. తన ఆనందాన్ని కార్యకర్తలతో పంచుకుంటూ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషిచేస్తామని తెలిపారు.

# బొద్దిరెడ్డికి ఘన సన్మానం


అక్షరదర్బార్, హనుమకొండ: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ప్రధాన కార్యదర్శిగా నియమితులైన బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఎన్ఎస్ యూఐ, యూత్ కాంగ్రెస్, ఐఎన్ టీయూసీ, క్రీడా సంఘాల నాయకులు, సామాజిక సంఘ సేవకులు, బంధుమిత్రులు బుధవారం హనుమకొండలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి మిఠాయి తినిపించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. తనను టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియామకం చేసినందుకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీఎం ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



# వంగర పోలీసులు భేష్

**ట్విట్టర్లో అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి**

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్ : నేరాలను నియంత్రించడానికి కఠినంగా వ్యవహరించడమే కాదు నేరాలు జరగటానికి మూల కారణాలను అన్వేషించి అర్థం చేసుకొని పరిష్కార మార్గాలను అమలు చేయడం నిజమైన పోలీసులకు అర్థమని.. గ్రామాల్లో యువత తప్పుదోవ పట్టకుండా గంజాయి వంటి దురాల అలవాట్ల జోలికి పోకుండా సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ విద్య ప్రాధాన్యతను వివరిస్తూ సాంఘిక ద్వారలపై చైతన్యం కల్పిస్తూ వంగర ఎస్సై ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వంగర పోలీసులను అభినందిస్తూ ట్విట్టర్లో పోస్ట్ చేశారు.



Anumula Revanth Reddy
19m ·

నేరాలను నియంత్రించడానికి
కఠినంగా వ్యవహరించడమే కాదు...
నేరాలు జరగడానికి మూల కారణాలను
అన్వేషించి, అర్థం చేసుకుని...
పరిష్కార మార్గాలను అమలు చేయడం
నిజమైన పోలీసింగ్ కు అర్థం.

గ్రామాల్లో యువత తప్పుదోవ పట్టకుండా
గంజాయి వంటి దురలవాట్ల జోలికి పోకుండా....
సైబర్ నేరాల పై అవగాహన కల్పిస్తూ...
విద్య ప్రాధాన్యతను వివరిస్తూ...
సాంఘిక దురాచారాల పై చైతన్యం కల్పిస్తూ...
వంగర పోలీసులు నిర్వహిస్తున్న కార్యక్రమాలు
అభినందనీయం.

రాష్ట్రంలో ప్రతి పోలీసుకు వీళ్లు ఆదర్శం.
ఈ కార్యక్రమంలో
పాలు పంచుకుంటున్న
వంగర పోలీసు సిబ్బంది
ప్రతి ఒక్కరికి నా అభినందనలు.

# కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**పెంచిన చార్జీలను తగ్గించాలని బీజేపీ నిరసన**

అక్షర దర్బార్ పరకాల : కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిన బస్సు చార్జీలు పేదలకు పెను భారం అవుతున్నాయని హనుమకొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి అన్నారు. బుధవారం పరకాల పట్టణంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమానికి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి, పరకాల కాంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీప్రసాద్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం బస్‌పాస్ చార్జీలను పెంచి విద్యార్థులపై పెనుభారం మోపిందని, పేద విద్యార్థులను చదువులకు దూరం చేసే కుట్ర చేస్తోందని మండిపడ్డారు. పెంచిన చార్జీలను తగ్గించకుంటే ప్రభుత్వంపై పోరాటం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి పరకాల మండల అధ్యక్షులు రాజ్ కుమార్, నడికూడ మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్, బిజెపి నాయకులు చందుపట్ల రాజేందర్ రెడ్డి, కాచం గురు ప్రసాద్, దేవునూరి మేఘనాథ్, ఆర్పి జయంత్ లాల్ ,మార్త రాజభద్రయ్య , కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణ చారి, బండి రవి , సంగా పురుషోత్తం ,పాలకుర్తి తిరుపతి, దండు సురేష్ ,వేముల సధారాణి, ,ఎర్ర రామన్న ,భాసాని సోమరాజు తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు

- అదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- తల తాకట్టు పెట్టయినా అప్పులు తీర్చుకుంటూనే సంక్షేమ ఫలాల అమలు చేస్తాం..
- జిల్లాకు మరో వెయ్యి ఇండ్ల మంజూరు : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ప్రతి పేద కుటుంబానికి గూడుతో పాటు పౌష్టికాహారం అందిస్తాం : మంత్రి దనసరి అనసూయ సీతక్క



అక్షరదర్బార్, ములుగు:
ఇందిరమ్మ రాజ్యమంటే రాష్ట్రంలోని ప్రతి పేదవారికి ఇల్లు నిర్మించడమే లక్ష్యం అని, గత పాలకులు చేసిన అప్పులను తీర్చుకుంటూనే తల తాకట్టు పెట్టయినా అప్పులను తీర్చుతూ సంక్షేమ ఫలాలను అమలు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ములుగు మండలం ఇంచర్ల గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో బుధవారం ఆయన రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ డాక్టర్ శబరీష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి 23 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఇంచర్ల ఎంఆర్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రూ.22 వేల 500 కోట్లతో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతుందని, గతంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేసిందని అన్నారు. గత పది సంవత్సరాలుగా గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లు నిర్మించి ఇస్తామని పేదలకు సాకులు చెప్పి 10 సంవత్సరాల కాలంలో కేవలం 93 వేల ఇండ్లకు టెండర్లను పిలిచి 60 వేల ఇండ్లను మాత్రమే పూర్తి చేసిందని, గత ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అందమైన బొమ్మలు చూపుతూ రెండుసార్లు ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చారని విమర్శించారు. రాష్ట్రంలోని ఇందిరమ్మ ప్రభుత్వం సంవత్సర కాలంలోనే నాలుగున్నర లక్షల ఇండ్లను నిర్మించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతుందని, ములుగు నియోజకవర్గానికి 3 వేల ఇండ్లు మంజూరు కాగా ఐటీడీఏకు మరో 1500 ఇండ్లు మంజూరయ్యాయని, తాను మరో వెయ్యి ఇండ్లను మంజూరు చేస్తున్నానని హామీ ఇచ్చారు.
మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి గూడుతో పాటు పౌష్టిక హారం అందించడమే ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తున్నదని, అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి పేదలకు డబుల్ బెడ్ రూమ్ లు అందిస్తామని మోసం చేశారని, నేడు ఇందిరమ్మ ప్రభుత్వం ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టడంతో దానిని ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు దృష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి పేదవాడికి నీడని అందించడంతోపాటు కడుపునిండా తిండి తినడానికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం, ఇచ్చిన హామీలన్నిటిని తూచా తప్పకుండా అమలు చేస్తున్నామని వివరించారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ మంత్రి అనసూయ సీతక్క ములుగు జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడం, ములుగు జిల్లాలోనే మా నియోజకవర్గంలోని రెండు మండలాలు కూడా జిల్లాతో పాటు అభివృద్ధి చెందుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ మాట్లాడుతూ మెడికల్ కాలేజ్, ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ మంజూరు చేయడం, వీటితో పాటు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ములుగు జిల్లాకు అత్యధికంగా ఇందిరమ్మ గృహాలు మంజూరు చేసిన మంత్రి సీతక్కకు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జిల్లా ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీఐ కేసులను త్వరగా పరిష్కరించాలి

**రాష్ట్ర ఆర్గనైజర్ అడ్వకేట్ చెట్టబోయిన విద్యాసాగర్**



అక్షర దర్బార్, పరకాల : సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ సభ్యులు నూతన తెలంగాణ రాష్ట్ర ఆర్టీఐ కమిషనర్లు తెలంగాణ రాష్ట్ర ఆర్టీఐ కమిషనర్లు మొహసీనా పర్వీన్, దేశాల భూపాల్ భోరెడ్డి అయోధ్య రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు రక్షణ చట్టం 2005 రాష్ట్ర ఆర్గనైజర్ అడ్వకేట్ చెట్టబోయిన విద్యాసాగర్,ఉమ్మడి జిల్లా ప్రెసిడెంట్ మహమ్మద్ అమీర్ ఖాన్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఆర్టీఐ కేసులను త్వరగా పరిష్కరించాలని కోరారు. దరఖాస్తు తిరస్కరణపై సెక్షన్ 6(1), పిఐఓలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ఎండీ. షరీఫ్ హనుమకొండ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ, వరంగల్ జిల్లా స్టూడెంట్ సెక్రటరీ ఎద్దు రాహుల్ పాల్గొన్నారు.

# తొలి ఒడి అమ్మ ఒడి మలిఒడి అంగన్‌వాడీ బడి

అక్షర దర్బార్, పరకాల : తొలి ఒడి అమ్మ ఒడి.. మలి ఒడి అంగన్ వాడీ బడి అనే స్లోగన్ తో నడికూడ మండల కేంద్రంలో అమ్మ మాట అంగన్ వాడీ బాట అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఐసీడీఎస్ సూపర్వైజర్ హేమలత అన్నారు. బుధవారం గ్రామంలో అంగన్ వాడీ టీచర్లు, పిల్లలు, తల్లులతో ర్యాలీ నిర్వహించారు. మధ్యాహ్నం పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు ప్రత్యేకంగా ఎగ్ బిర్యానీ పెట్టారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అనిత, సంపూర్ణ, వినోద, ఆయాలు నర్సమ్మ, సుజాత, మేరీ పాల్గొన్నారు.



# అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా గోవిందు నాగరాజు



అక్షర దర్బార్, చెన్నారావుపేట : అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా గోవిందు నాగరాజు నియామకమయ్యారు. చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామానికి చెందిన గోవిందు నాగరాజు అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం సౌత్ చైర్మన్ సయ్యద్ కాజిమ్ అలీ హష్మీ ఆదేశాల మేరకు నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గోవింద్ నాగరాజు మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానని తెలిపాడు. తన మీద నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రశాంతి మండల సమైక్య నూతన కార్యవర్గం ఎన్నిక






అక్షర దర్బార్, దుగ్గొండి : దుగ్గొండి ప్రశాంతి మండల సమైక్య నూతన కార్యవర్గం బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా దుగ్గొండి మండలం మరిపల్లె గ్రామానికి చెందిన ధనలక్ష్మి వీవో ఇనుముల సరితను, కార్యదర్శిగా దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన రుద్రమదేవి వీవో ఓరుగంటి హిమారాణి, కోశాధికారిగా మహమ్మదాపురం గ్రామానికి చెందిన యమునా వీవో ఎద్దు జ్యోతిని ఎన్నుకున్నట్లు ఏపీఎం తెలిపారు.

## జనంసాక్షి ఎడిటర్ పై
# కేసు ఎత్తివేయాలి

**- భూపాలపల్లిలో జర్నలిస్టుల నిరసన**

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్: జనంసాక్షి ఎడిటర్ రహమాన్ పై అక్రమంగా పెట్టిన కేసును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం స్థానిక కాకతీయ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా కాకతీయ ప్రెస్ క్లబ్ నుండి ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు సామంతుల శ్యామ్, తడుక సుధాకర్ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా రాజోలు మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా గ్రామ రైతులు నిరసన వ్యక్తం చేశారు. దీంతో ఇరు వర్గాల మధ్య జరిగిన ఘటనతో ఏటువంటి సంబంధంలేని జనంసాక్షి ఎడిటర్ రహమాన్ పై అక్రమంగా కేసులు పెట్టారన్నారు. ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా రైతులు చేసిన పోరాటాన్ని జనంసాక్షి పత్రికలో కథనాలు ప్రచురిస్తే ఫ్యాక్టరీ యాజమాన్యం తప్పుడు ఫిర్యాదు ఇచ్చి, అక్రమంగా ఎడిటర్ పై కేసులు పెట్టారన్నారు. తక్షణమే జనంసాక్షి ఎడిటర్ రహమాన్ పై పెట్టిన కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్య క్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పోతరాజు రవిభాస్కర్, చెరుకు సుధాకర్, సర్వేశ్వర్, తిక్క ప్రవీణ్, క్యాతం మహేందర్, విజయ్, మారపెల్లి చంద్రమౌళి, వెంకన్న, అంబాల సంపత్, రాజు, వెంకన్న, మోహన్, సమ్మయ్య, రమేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.







## భూ సమస్యల పరిష్కారానికే
# రెవెన్యూ సదస్సులు

**పరకాల తహసీల్దార్ విజయలక్ష్మి**

అక్షర దర్బార్, పరకాల : పరకాల మండలం వేల్లంపల్లి గ్రామంలో బుధవారం పరకాల తహసిల్దార్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించడం జరిగింది. రైతుల నుండి 127 ఆర్జీలను స్వీకరించడం జరిగింది. రైతులను ఉద్దేశించి తాహసిల్దార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ సమస్యల  పరిష్కారం కోసం భూభారతి రెవెన్యూ నిర్వహిస్తుందని రైతులు ఈ సదస్సులో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.  కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ దామోదర్, సర్వేయర్స్ విజయ్ కుమార్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే
# ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**- మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి**

అక్షరదర్బార్, వరంగల్: ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు అన్నారు. బుధవారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు వరంగల్ ఓ సిటీలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజల సమస్యలను సావధానంగా వింటూ అప్పటికప్పుడే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తుందని, పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నూతన పథకాలు ప్రవేశ పెడుతూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నదని అన్నారు. బీఆర్ఎస్ నాయకుల తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని, రెండు పర్యాయాలు అధికారంలో ఉన్నా ఏ ఒక్క పేదవా



డికి న్యాయం జరగలేదని మురళీధర్ రావు విమర్శించారు. తెచ్చుకున్న తెలంగాణ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ఎన్నికల్లో పేదలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు, నిరుపేదల కన్నీళ్లను తుడిచేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిందని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంకా మోసం చేస్తున్నారని, కొండా దంపతులం వరంగల్ తూర్పు ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటామని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి చెప్పారు.



## ప్రత్నామ్నాయ పంటలపై
# దృష్టి సారించాలి

**నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

అక్షర దర్బార్, నర్సంపేట : రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి ఆయన నర్సంపేటలో ఆయిల్ పామ్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నర్సంపేట డివిజన్ పరిధిలో ఆయిల్ పాం పంట సాగు చేసిన రైతుల పంట ఉత్పత్తులు విక్రయించేందుకు ఆయిల్ పాం కంపెనీ తరఫున కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. డివిజన్ పరిధిలో ఇప్పటికే 6వేల ఎకరాల్లో సాగు చేశారని, ఇంకా రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ.. ప్రతి ఏడాది స్థిరమైన ఆదాయం కోసం రైతులు ఆయిల్ పాం సాగు చేయాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, రామ్ చరణ్, ఆయిల్ ఇండస్ట్రీస్ జీఎం నారాయణ, డీహెచ్ఎస్ వో అనసూయ, ఉద్యాన అధికారులు జ్యోతి తిరుపతి రాకేష్ పాల్గొన్నారు.

## శాఖల కేటాయింపుపై
# ఎలాంటి చర్చలేదు..

- హైదరాబాద్‌కు రాగానే మంత్రులకు శాఖల కేటాయింపు
- కర్ణాటకలో కులగణనపైనే ఢిల్లీ పెద్దలతో భేటీ
- తాను ఉన్నంతవరకు కాంగ్రెస్‌లోకి కేసీఆర్ కుటుంబానికి నో ఎంట్రీ

**- ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిట్‌చాట్**



అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: క్యాబినెట్ విస్తరణ, శాఖల కేటాయింపుపై ఢిల్లీ పెద్దలతో ఎలాంటి చర్చ జరగలేదని, తాను హైదరాబాద్‌కు వచ్చిన తర్వాత తక్షణం మంత్రులకు శాఖలు కేటాయిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తేల్చిచెప్పారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన బుధవారం సాయంత్రం మీడియతో చిట్‌చాట్ నిర్వహించారు. ఇప్పటికే తెలంగాణలో కులగణన జరిగినందున, తాను కర్ణాటకలో చేపట్టనున్న కులగణనపై అక్కడి ప్రజాప్రతినిధులకు బ్రీఫింగ్ ఇచ్చానని తెలిపారు. కాళేశ్వరం విషయంలో కమిషన్ సమర్పించిన అన్ని డాక్యుమెంట్లను బయటపెడతానని స్పష్టం చేశారు. తాను ఉండగా కాంగ్రెస్‌లోకి కేసీఆర్ కుటుంబానికి ఎంట్రీ ఉండదని, ఆ కుటుంబమే రాష్ట్రానికి ప్రధాన శత్రువు అని ఆరోపించారు. తెలంగాణలో అభివృద్ధి పనులను అడ్డకునేది కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డేనని, ఆయన రాష్ట్ర ప్రయోజనాల గురించి పట్టించుకోవడం లేదన్నారు. పైగా కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చే నిధులను సైతం అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌లో క్రియాశీలకంగా పనిచేస్తున్నవారికే పదవులు ఉంటాయని, తన కుటుంబంలో తాను తప్ప ఎవరూ క్రియాశీలకంగా లేరని, అందుకే తన కుటుంబంలో మరో వ్యక్తి ఎవరికీ పదవులు లేవని స్పష్టం చేశారు.



## పాండవుల గుట్టను సందర్శించిన
# ట్రైనీ ఐఏఎస్ లు

అక్షర దర్బార్, రేగొండ: మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారు పాండవుల గుట్టలను బుధవారం ట్రైనీ ఐఏఎస్ లు సందర్శించారు. తెలంగాణ దర్శన్ లో భాగంగా 2024వ బ్యాచ్ కు చెందిన 5గురు ట్రైనీ ఐఏఎస్ లు పాండవుల గుట్ట లోని మేకల బండ, గొంతెమ్మ గుడి, ముంగిస బండ, ఏనుగు తొండంను సందర్శించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ ఆఫీసర్ గౌతమి తదితరులు పాల్గొన్నారు.

# చెత్త ట్రాక్టర్లలో డీజిల్‌కు దిక్కులేదు

- కాంగ్రెస్ చెప్పిన మార్పు ఇదేనా?
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు



అక్షర దర్బార్, హైదరాబాద్ : చెత్త తరలించే ట్రాక్టర్లలో డీజిల్ పోయించలేని దిక్కుమాలిన స్థితికి రాష్ట్రాన్ని దిగజార్చినవు ఇదేనా నువ్వు చెప్పిన మార్పు రేవంత్ రెడ్డి.. అని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు మంగళవారం ఎక్స్ వేదికగా విమర్శించారు. పెట్రోల్ పంపు వాళ్లు డీజిల్ ఉద్దెరకు పోయడం లేదని, అప్పు పుడుతలేదని, సెక్రెటరీలు ట్రాక్టర్ తాళాలను అధికారులకు అప్పగించే పరిస్థితికి రేవంత్ తెచ్చారని పేర్కొన్నారు. ఏడాదిన్నరగా నిధులు ఇవ్వకుంటే గ్రామ పాలన ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. సీఎం చేతగానితనం పంచాయతీ అధికారులకు, పారిశుధ్య సిబ్బందికి శాపంగా మారుతున్నదని విమర్శించారు. నెలనెలా నిధులు లేక గ్రామాలు మురికి కూపాలుగా మారాయని.. వీధి దీపాలు మార్చడానికి నిధులు లేక గ్రామాలు చీకటిమయం అవుతున్నాయని ఆరోపించారు. ఆర్థిక భారాన్ని మోయలేక పంచాయతీ కార్యదర్శులు మూకుమ్మడిగా సెలవులు పెట్టే దుస్థితి దాపురించిందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ పాలన గాలికి వదిలేసి ముగ్గురు మంత్రులకు పోర్టు ఫోలియోలు కేటాయించేందుకు 3 రోజులుగా ఢిల్లీలో తీష్ట వేశారని విమర్శించారు.



# అధైర్య పడకండి అండగా ఉంటా..

- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ
- బాధిత కుటుంబాలకు ఎంపీ పరామర్శ

అక్షర దర్బార్, కాటారం : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీ లో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతిచెందిన బాధిత కుటుంబాలను బుధవారం పెద్దపెల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ పరామర్శించాడు. ముందుగా ఎంపీ మహాదేవపూర్ మండలంలోని అంబట్ పల్లి గ్రామానికి చెందిన పట్టి మధుసూదన్,పట్టి శివమనోజ్,తోగరి రక్షిత్,కర్ణాల సాగర్ ల కుటుంబ సభ్యులను పరామర్శించి బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పి ఆర్థిక సాయం అందించారు. అలాగే మహాముత్తారం మండలం కోర్లకుంట గ్రామానికి బొల్లెడ్ల, స్తంభంపల్లి పి పి గ్రామానికి చెందిన పసుల రాహుల్ కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ ఇంత చిన్న వయసులో ఆరుగురు యువకులకు ఇలాంటి విషాదం జరగడం దురదృష్టకరమన్నారు.బాధిత కుటుంబాలు అధైర్య పడద్దని తాను ఎల్లవేళలా సహకరిస్తూ అండగా ఉంటానని భరోసానిచ్చారు.



# పండుగ వాతావరణంలో జరపాలి

**- పాఠశాలలో పునఃప్రారంభంపై భూపాలపల్లి ఇంఛార్జి కలెక్టర్**

అక్షరదర్బార్, భూపాలపల్లి: ప్రభుత్వ పాఠశాలల పునఃప్రారంభాన్ని పండగ వాతావరణంలో జరపాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర తెలిపారు. పాఠశాలల పున ప్రారంభంపై ఆయన బుధవారం ఒక ప్రకటన జారీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర పండగ వాతావరణంలో పాఠశాలలు పునః ప్రారంభం కావాలని తెలిపారు. విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు కలగాలని శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలలు. ప్రారంభం రోజునే విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, వర్క్ బుక్స్, యూనిఫామ్స్ అందజేయాలన్నారు. విద్యార్థుల హాజరు నమోదును మొదటి రోజు నుంచే కచ్చితంగా నమోదులు చేయాలని విద్యా శాఖ అధికారులకు సూచించారు. పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని స్పష్టం చేశారు. పాఠశాలల పున ప్రారంభం అవుతున్నందున జూన్ 12 గురువారం అన్ని పాఠశాలల్లో పండగ వాతావరణం, సందడి ఉండాలని అన్నారు. పాఠశాలను పండగ వాతావరణంలో ప్రారంభించి విద్యార్థులను, తల్లిదండ్రులను ఆహ్వానించి వేడుకలా చేయాలని తెలిపారు. పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రారంభం రోజున విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉండేలా చూడాలన్నారు. బడిబాటను పకడ్బందీగా షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని, బడి బయటి పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలని, పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలన్నారు. విద్యార్థుల నమోదును విద్యా శాఖ యాప్ లో నమోదులు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు నమోదును మొదటి రోజు నుంచే ఖచ్చితంగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థుల నమోదు గత సంవత్సరం కంటే పెరగాలని ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు గురించి ప్రజలకు వివరించాలని తెలిపారు. ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్, వర్క్ బుక్స్, సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం, అలాగే శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే బోధన అంశాలను, ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, సౌకర్యాలు తెలియచేసి ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు నమోదు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.



# ఈఈ నివాసాలపై ఏసీబీ దాడులు

**- ఏకకాలంలో 12 ప్రాంతాల్లో సోదాలు**

అక్షరదర్బార్, హైదరాబాద్: ఆదాయానికి మించిన ఆస్తుల వ్యవహారం కేసులో నీటిపారుదలశాఖ ఈఈ నూనె శ్రీధర్ నివాసాలతో పాటు బంధువుల ఇళ్లలోనూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు బుధవారం సోదాలు నిర్వహించారు. ఏకకాలంలో 12 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు దాడులు జరిపారు. హైదరాబాద్లోని శ్రీధర్కు చెందిన విల్లాతో పాటు కరీంనగర్, సిద్దిపేట ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు చేసింది. శ్రీధర్ ఎస్ఆర్ఎస్పీ డివిజన్-8లో ఈఈగా విధులు నిర్వర్తిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో 6, 7, 8 ప్యాకేజీల పనులను ఆయన పర్యవేక్షించారు. ప్రస్తుతం ఇరిగేషన్ ఇంజినీర్ల సంఘం అధ్యక్షుడిగా కూడా శ్రీధర్ వ్యవహరిస్తున్నారు. సిద్దిపేట, కరీంనగర్ ప్రాంతాల్లో భారీగా అక్రమాస్తులు కూడబెట్టినట్లుగా శ్రీధర్‌పై ఆరోపణలున్నాయి. మరోవైపు శ్రీధర్ ఇళ్లతో పాటు బంధువుల ఇళ్లలో కూడా ఏసీబీ సోదాలు నిర్వహించినట్లు తెలిసింది.

# ట్రావెల్స్ బస్సు, కారు ఢీ..

- ముగ్గురి మృతి , నలుగురికి తీవ్రగాయాలు
- శుభకార్యానికి వెళ్లి వస్తుండగా ప్రమాదం

అక్షర దర్బార్, హైదరాబాద్ : స్నేహితుడి విందుకు వెళ్లి తిరిగి వస్తుండగా ట్రావెల్స్ బస్సు, కారును ఢీ కొన్న ప్రమాదంలో ముగ్గురు మృతిచెందగా, నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన మంగళవారం అర్ధరాత్రి మాల్, ఎస్సార్ పెట్రోల్ బంక్ వద్ద చోటు చేసుకుంది. మహబూబ్ నగర్ జిల్లా, అడ్డాకుల మండలం, గుడిబండ గ్రామానికి చెందిన వాస సాయితేజ(22), వాస పవన్ కుమార్ (25), రాఘవేందర్ (25) హైదరాబాద్ లోని బాలానగర్, మూసాపేట్, హస్తినాపురంలో నివాసముంటూ ప్రైవేటు పరిశ్రమలలో పనిచేస్తున్నారు. మల్లేపల్లిలోని స్నేహ చికెన్ సెంటర్ లో పనిచేసే స్నేహితుడు ఏర్పాటు చేసిన విందులో మరో నలుగురు స్నేహితులతో కలిసి కారులో వెళ్లారు. తిరిగి వస్తుండగా నాగార్జునసాగర్ వైపు వెళ్తున్న ట్రావెల్స్ బస్సు ఎదురుగా వచ్చి కారును ఢీకొట్టింది. ప్రమాదంలో సాయితేజ, రాఘవేందర్, పవన్ కుమార్ అక్కడికక్కడే మృతిచెందారు. పవన్ కుమార్ కు కూతురు ఉంది. ప్రస్తుతం అతని భార్య గర్భిణి. దీంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వాస శివకుమార్, వాస సాయికుమార్, ఎం.సందీప్, ఈ.శివకుమార్ లను ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

# పరిశుభ్రత సామాజిక బాధ్యత

- బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే
- 58,59 డివిజన్లలో వంద రోజుల కార్యాచరణ ప్రోగ్రాంలో పాల్గొన్న కమిషనర్



అక్షరదర్బార్, హనుమకొండ: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం సామాజిక బాధ్యత అని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అభిప్రాయపడ్డారు. వంద రోజుల కార్యాచరణ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం హనుమకొండ పరిధిలోని 58, 59 డివిజన్లలో గల ఇందిరానగర్, ఎన్జీవోస్ కాలనీ, భవానినగర్ ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన డెసిల్టేషన్ ప్రక్రియ, తడి పొడి చెత్తను వేరు చేసి స్వచ్ఛ ఆటోలకు అందించడం, సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా దోమలను అరికట్టడానికి చేపట్టే ఆంటీ లార్వా ఆక్టివిటీస్, ట్రేడ్ లైసెన్స్ వసూళ్ల తీరును కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అంతకుముందు నిర్వహించిన అవగాహన ర్యాలీతో పాటు కరపత్రాల పంపిణీ, గృహాలకు స్టిక్కర్ అతికించిన విధానాన్ని కమిషనర్ పరిశీలించి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను విడనాడాలని, ప్లాస్టిక్ ను అంతమొందించాలంటే ప్రత్యమ్నాయ అవకాశాలపై దృష్టి సారించి బట్ట సంచులు జూట్ బ్యాగులను వినియోగించాలని స్థానికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుజ్జుల వసంత, ఇమ్మడి లోహిత రాజు, సీఎంహెచ్ ఓ డా రాజారెడ్డి, డీఈ సారంగం, సానిటరీ ఇన్ స్పెక్టర్ భాషా నాయక్, హెల్త్ ఇన్ స్పెక్టర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్ కు భారీగా ప్రజలు

**మంత్రి కొండా సురేఖ**

అక్షరదర్బార్, హైదరాబాద్: ప్రజాప్రభుత్వంపై నమ్మకంతోనే.. ప్రజాదర్బార్ కు ప్రజలు భారీగా తరలివస్తున్నారని మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం హైదరాబాద్ గాంధీ భవన్ లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు పోతున్నారని, తాము గత పాలకుల మాదిరిగా నిరంకుశంగా ఉండబోమని స్పష్టంచేశారు. ముఖ్యఅతిథిగా వచ్చిన ఆమె సామాన్య ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు నుంచి పలు సమస్యలపై దరఖాస్తులు, ఫిర్యాదులు స్వీకరించారు. వాటిని ఆమె అక్కడికక్కడే పరిష్కరించారు.


Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915